# సూర్య 18వ వసంతంలోకి

www.suryaa.com

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

సోమవారం 16, డిసెంబర్ 2024 పేజీలు - 8


# ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సుడిగాలి పర్యటన

### ఒక్క కోదాడ మండలంలోని పలు గ్రామాలలో సుమారు 4 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదివారం కోదాడ మండలంలోని పలు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా సుమారు నాలుగు కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. గుడిబండలో పిఏసిఎస్ నిధులు 22 లక్షలతో నిర్మించిన 4 షాపులు ప్రారంభోత్సవం చేశారు. గుడిబండలో ఎంజిఎన్ఆర్ఇజిస్ నిధులు 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. గుడిబండలో సిసిఆర్ నిధులు 70 లక్షలతో కాపుగల్లు పిడబ్ల్యూ డి రోడ్డు నుండి గుడిబండ వరకు ఉన్న పంచాయతీ రాజు రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అక్కడనుండి కాపుగల్లులో నాబార్డ్ నిధులు 76 లక్షలతో నిర్మించిన పిఏసిఎస్ గోడౌన్‌ను ప్రారంభించారు. ఆ తరువాత తొగర్రాయిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనంకు శంఖుస్థాపనచేసి, అదే గ్రామంలో10 లక్షలతో నిర్మించిన 4 సిసి రోడ్ల ను ప్రారంభించారు. చిమిర్యాలలో 20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనంకు శంఖుస్థాపనచేశారు. అదే గ్రామంలో52 లక్షలతో చిమిర్యాల నుండి మంగలి తండ వరకు పంచాయతీరాజ్ రోడ్డుకు శంఖుస్థాపన, 49 లక్షలతో చిమిర్యాల నుండి కొత్తగూడెం పంచాయతీరాజ్ రోడ్డుకు శంఖుస్థాపనచేశారు. అనంతరం మంగలి తండాలో

మిగతా 2లో

# ఆర్.కృష్ణయ్యను రాజ్యసభసభ్యునిగా ఎన్నిక చేసినందుకు హర్షం



**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పెద్దలు ఆర్.కృష్ణన్నకి బిజెపి తరపున రాజ్యసభ సభ్యులునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు నలగొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఎందుకంటే గత 50 సంవత్సరాలుగా ఆర్.కృష్ణ ఈ దేశంలోనే ఒకే నినాదాన్ని ఒకే జెండాని పట్టుకొని ఉద్యమాన్ని చేస్తున్నటువంటి ఆర్.కృష్ణ అన్న వల్లనే బీసీలు డెవలప్మెంట్ కావడం జరిగింది కానీ రాజ్యాంగం బద్ధమైన హక్కులు కలగాలంటే బీసీలకు రాజకీయంగా చట్టసభల్లో రిజర్వేషన్లు రానంతవరకు మనం ఏమి సాధించలేమని పెద్దలు ఆర్ కృష్ణ అన్న ఎంతోమంది ప్రధాన మంత్రులని కలిసి మెమోరండాలు ఇవ్వడం జరిగింది. చరిత్ర ఆర్ కృష్ణన్న కున్నది రాజకీయబీసీలకు న్యాయం

మిగతా 2లో

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

మొదటి రోజు నల్గొండ జిల్లాలో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఆదివారం నల్గొండ, మిర్యాలగూడ పట్టణాలలో ఏర్పాటుచేసిన 87 కేంద్రాలలో గ్రూప్-2 పరీక్షలు జరిగాయి. పరీక్షలు ప్రారంభమైన తర్వాత జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లోని మహిళ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. ఆ పరీక్ష కేంద్రానికి కేటాయించిన అభ్యర్థులు, హాజరైన ,గైర్హాజరైన అభ్యర్థుల వివరాలను చీఫ్ సూపరింటిండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అక్కడ పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు సైతం ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాకతీయ డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సైతం తనఖీ అక్కడ వివరాలను చీఫ్ సూపరింటిండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ -2 పరీక్షల సందర్భంగా జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరీక్షల సందర్భంగా పోలీసు, రెవెన్యూ, తదితర శాఖల అధికారులకు కేటాయించిన విధులను తూ.చా తప్పకుండా పాటించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు .మొదటిరోజు నిర్వహించిన గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

# స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రవణ్ కుమార్. ఆలయ సంప్రదాయం స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసిన ఆలయ అర్చకులు. ఈవో భాస్కరరావు లడ్డు ప్రసాదం, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.



# శుచి, శుభ్రత పాటించాలి

### - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ఆదివారం భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ వార్డెన్ లేపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు అనుమతితో వెళ్లాలని అన్నారు. వంటగదిలో గల బియ్యం, పప్పులను, పాలు, పెరుగు, కూరగాయలు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని, వండుతున్న వంటలు,ఉడకపెట్టిన గుడ్లను పరిశీలించడం జరిగింది. రోజు ఇదే విధంగా ఉండాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మెనూ ప్రకారం వండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం విద్యార్థులు చదువుతున్న క్లాస్ రూమ్‌కి వెళ్లి చదువుతున్న తీరును పరిశీలించారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితం సబ్జెక్టుపై ప్రాబ్లమ్స్‌ను బ్లాక్ బోర్డుపై వివరించారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్లో ఇంకా పూర్తి కాకుండా ఉన్న డార్మటరీ హాల్‌ను పరిశీలించారు. త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు

మిగతా 2లో

# ఐఎన్‌టీయుసీ మండల ప్రధాన కార్యదర్శిగా జక్కలి శ్రీశైలం యాదవ్



సంస్థాన్ నారాయణపురం, మేజర్‌న్యూస్ ః ఐఎన్‌టీయుసీ మండల ప్రధాన కార్యదర్శిగా జక్కలి శ్రీశైలం యాదవ్ నియామకం అయ్యారు. నారాయణపురం మండలం కేంద్రంలో ఐఎన్‌టీయుసీ మండల అధ్యక్షులు దొల్ల గణేష్ అధ్యక్షతన ఆదివారం ఐఎన్‌టీయుసీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్ పాల్గోని ఐఎన్‌టీయుసీని మండల వ్యాప్తంగా విస్తరించాలని న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించే విధంగా సంసిద్ధం కావాలని ఐఎన్‌టీయుసీ నాయకులకు పిలుపునివ్వడం జరిగింది. అనంతరం ఐఎన్‌టీయుసీ మండల ప్రధాన కార్యదర్శిగా జెక్కలి శ్రీశైలం యాదవ్‌ని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జక్కలి శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి , మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ మండల కార్యదర్శి సుక్క శ్రీను, ఐఎన్‌టీయుసీ పుట్టపాక గ్రామశాఖ అధ్యక్షులు నడికుడి లింగయ్య, పిట్ట భిక్షం, కాంగ్రేస్ పార్టీ మండల నాయకులు గునగంటి రాజు, జక్కలి యాదయ్య, అందే యాదయ్య, ఏపూరి శివయ్య, తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సుడిగాలి పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

20 లక్షల తో గ్రామపంచాయతీ భవనం కు శంఖుస్థాపన, 10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభోత్సవంచేశారు. రెడ్లకుంటలో 20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనంకు శంఖుస్థాపనచేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ గ్రామాల సర్వతోముఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో మరినీ అభివృద్ధి పనులను చేపడతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నియోజకవర్గ అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, ఆ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శుచి, శుభ్రత పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత అధికారులు నిధులు లేక పనులు ఆగిపోయాయని కలెక్టర్‌కు వివరించగా వెంటనే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సెక్రెటరీ అలుగు వర్షినితో మాట్లాడి పరిస్థితులను వివరించడం జరిగింది. త్వరగా నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజనేయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణయ్యను రాజ్యసభసభ్యునిగా ఎన్నిక చేసినందుకు హర్షం

(మొదటిపేజీ తరువాయి)

జరుగుద్ది కాబట్టి ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం చట్టసభల్లో బీసీలకు జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు చేయాలని మహిళా బిల్లులో సకోట ప్రవేశపెట్టాలని అదేవిధంగా జనగణలో కులగన్న ఏర్పాటు చేసి జనాభా తమశ ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలని గత 20 25 సంవత్సరాలుగా ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద ఎన్నో ఉద్యమాల్ని నిర్వహిస్తున్నటువంటి ఆర్.కృష్ణ అన్నకు ఎన్డీఏ ప్రభుత్వం ఇవ్వడం సంతోషదాయకం వారి డిమాండ్లను కూడా నెరవేర్చాలని నల్గొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి ఎన్డీఏ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తా ఉన్నాం. ఈరోజు నలగొండ గడియారం సెంటర్లో మహాత్మ జ్యోతిరావు పూలే వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాంబులు కాల్చి స్వీట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణు యాదవ్, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, బెస్తసంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, అధికార ప్రతినిధి పుట్ట వెంకన్నగౌడ్ వీరమల్లు నాగరాజుగౌడ్, షర్టుయాదగిరి, వల్ల కీర్తి శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి కుకుడాల ఏడుకొండలు హాలో చంద్రయ్య చిట్టిమల్ల దశరథ సిరబోయిన వెంకన్న యాదవ్ తిరుపతయ్య గౌడ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులు తుంగతుర్తి శంకరాచారి పగిళ్ల కృష్ణ కర్నాటి మచ్చ గిరి పి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కి మున్నూరు కాపుల మద్దతు

## – మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు



హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపు సంఘం మద్దతు ఉంటుందని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు, నాగసైదయ్య, కామిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో జరిగిన మున్నూరు కాపు సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన వి'దంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపు సంఘం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. కొంత మంది వ్యక్తిగత స్వార్థంతో కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని,వ్యక్తిగత ప్రయోజనాల కన్నా మున్నూరుకాపు సంఘం ప్రయోజనాలే ముఖ్యమన్నారు. మున్నూరుకాపులు రాజ్యా'దికారం సా'దించేందుకు ఐక్యంగా హక్కులు సా'దించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధుల గెలుపు కోసం మనున్నూరుకాపు మిత్రులు పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్నూరుకాపులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివద్ధి కోసం మున్నూరుకాపులు నిరంతరం పనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మున్నూరు కాపులకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోను, రాష్ట్రంలోను కీలకమైన పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.సర్పంచ్,ఎంపిటిసి, జడ్ పిటిసి, సహకార సంఘం ఎన్నికలతో పాటుగా మున్సిపల్ ఎన్నిక ల్లోను కాంగ్రెస్ పార్టీకి మున్నూరుకాపుల మద్దతు ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మన్‌గా పుంజాల అలేఖ్య, ప్రభుత్వ విప్‌గా ఆది శ్రీనివాస్‌కు అవకాశం కల్పించి సముచిత స్థానం కల్పించారన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరుకాపులకు నామినేటేడ్ పదవుల్లో అవకాశం కల్పించనున్నదని తెలిపారు.త్వరలో నియోజకవర్గ స్థాయిలో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆత్మీయ సమ్మేళనంకు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడి పద్మావతిరెడ్డి దంపతులను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. మున్నూరుకాపుల అభివద్ధికి మంత్రి ఉత్తమ్ ఎంతో కషి చేశారని తెలిపారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం ప్రతిని'దులు కాసర్ల నాగేశ్వరరావు,ఆవుల వెంకటయ్య, కడియం శ్రీనివాస్,కాల్వ లక్ష్మయ్య, కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు,ఆవుల సతీష్, అమరోజు గోపయ్య, ఎలిశెట్టి వెంకటేశ్వరరావు, తోట నరసింహారావు పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికలలో బీజెపి లక్ష్యం : కట్ట కృష్ణ

చౌటుప్పల్ .మేజర్ న్యూస్ః గుండ్ల బావి(రెడ్డి బావి) బీజెపి నూతన బూత్ కమిటీ చౌటుప్పల్ మండలంలోని గుండ్ల బావి(రెడ్డి బావి) గ్రామంలో బీజేపి బూత్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజేపి అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, చౌటుప్పల్ రూరల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేశం యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి కైరంకొండ అశోక్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రదాన కార్యదర్శి కట్ట కృష్ణ, హాజరై మాట్లాడుతూ రాబోయే సంస్థాగత ఎన్నికలలో బీజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి



ఒక్క కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. అనంతరం గుండ్ల బావి(రెడ్డి బావి) నూతన బూత్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా నందగిరి వెంకటేష్ గౌడ్, కార్యదర్శిగా నూకల సాయికిరణ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో నందగిరి రమేష్ గౌడ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నాతి సురేష్, బీజేవైఎం మండల కార్యదర్శి నందగిరి శ్రావణ్, అనుముల రాఘవేంద్ర, రాంప్రసాద్, మహేష్, వంశీ, నవీన్, వినయ్, సాయి, తేజ, కార్తీక్, లింగస్వామి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సర్వమానవాళికి దిక్సూచి భగవద్గీత


## శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి




సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః భగవద్గీత మత గ్రంథం కాదని సర్వమానవాళికి దిక్సూచి భగవద్గీత అని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి భక్తులకు ఉపదేశించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రవి మహల్‌లో దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహస్రగళ గీతార్చన కార్యక్రమంలో జీయర్ స్వామి పాల్గొని భక్తులనుద్దేశించి ప్రవచించారు. సుమారు 5200 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణుడు బోధించినదే భగవద్గీత అని, అప్పుడు భూమిపై ఏ మతం లేదన్నారు. భగవద్గీత, రామాయణంలపై ప్రతి హిందువు తమ పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. భగవద్గీతను పారాయణం చేసుకుంటూ భగవంతుని వైపు మన జీవితాన్ని పయనింప జేయాలన్నారు. అనంతరం భక్తులచే భగవద్గీత సహస్రగళ గీతార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్య వేదిక నిర్వాహకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్‌కుమార్, తోట శ్యాంప్రసాద్, కర్నాటి రవి, గట్ల సోమయ్య, నాగవెల్లి దశరథ, బ్రహ్మదేవర సోమయ్య, మొరిశెట్టి రామ్మూర్తి, భక్తులు పాల్గొన్నారు.

# వెంకన్న మృతదేహానికి నివాళులర్పించిన సురేష్ రావు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కుక్కడపు గోవర్ధన్, నాగరాజు తండ్రి వెంకన్న అనారోగ్యంతో చనిపోగా ఆదివారం ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి పెద్దదిక్కు చనిపోవడం ఆ కుటుంబానికి తీరనిలోటని వెంకన్న కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఒగ్గు దేవయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా శివ నాయక్, ఏపూరి నగేష్, నారాయణ కృష్ణారెడ్డి, దామోదర్ రెడ్డి, పాపిరెడ్డి, ఇంద్రయ్య, రామ్‌రెడ్డి, వీరయ్య, వెంకన్న, యాదగిరి రామచంద్రు, లింగయ్య, నాగయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలి

▸▸ పే స్కేల్ అమలు చేసి...ఉద్యోగ భద్రత కల్పించాలి ▸▸ బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఇరవై ఏళ్లుగా పాఠశాల విద్య అభివృద్ధి కోసం పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఉద్యోగులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షలోని అన్ని విభాగాలలో దాదాపు 19,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తూ, ఏండ్ల తరబడిగా చాలీ చాలని వేతనంతో జీవితాలు నెట్టుకొస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు .తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఉండరని, అందరినీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం... ఏనాడు వీరి సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తున్నారని, అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు కూడా న్యాయం చేయాలన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఈ సమగ్ర శిక్ష కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు. ఏపీలో నేడు వీరికి పే స్కేల్ ఇస్తున్నారని, తెలంగాణలో కూడా అమలు చేసి వారిని ఆదుకోవాలన్నారు వేడుకున్నారు.

తమ విధులనే కాకుండా ప్రభుత్వం అప్పగిస్తున్న ప్రతి పనినీ సమర్థంగా నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల మాదరిగానే విధులు నిర్వహిస్తున్నా కూడా, వీరికి పనికి తగిన వేతనం అందడం లేదన్నారు.ప్రతి ఉద్యోగికి రూ. 10 లక్షల జీవిత బీమాతో పాటు ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని,ఎస్ఎస్ఏ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్న వారికి, చేసిన వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వీరికి వెయిటేజ్ కల్పించాలన్నారు.ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులతో వెంటనే చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తుందన్న నమ్మకం తమకుందన్నారు.

ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి సలహాదారుడు పి.బడేసాబ్, గాలిగల్ల సాయిబాబా, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇంద్రకంటి సరిత గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నవనీత గౌడ్, కోశాధికారి శ్రీవాణి, రమ్య, ఫరీన్, గిరిజా భవాని, మధురవాణి, మోహన్, సరస్వతి, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు అన్యాయం చేస్తున్న సంగీత నాటక అకాడమీ

## దక్కన్ థియేటర్ స్కాలర్ అసోసియేషన్ నేతల వెల్లడి

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ రంగస్థలం, నాట్య మరియు సంగీత కళాకారులకు అన్యాయం చేస్తుందని దక్కన్ థియేటర్ స్కాలర్స్ అసోసియేషన్ నేతలు ఆవేదన చెందారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాజా పాషా, ఇతర సభ్యులు ప్రణయ రాజ్, జి.రామారావులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన ముగించుకున్న సందర్భంగా ప్రజావారోత్సవాలను కళారూపకంగా 21 రోజులు నిర్వహించేందుకు సంగీత నాటక అకాడమీకి అప్పగించడం జరిగిందన్నారు. ఈ సంస్థ చైర్మన్ ప్రొ. అలేఖ్య పుంజాల యూనివర్సిటీలో రంగస్థలం, నాట్య ,సంగీత శాస్త్రంలో విద్యనభ్యసించిన నిరుద్యోగులకు ఈ అవకాశం కల్పించకుండా, తన ఇష్టానుసారంగా వ్యవహరించాలని అన్నారు. వివిధ యూనివర్సిటీల్లో శిక్షణ పొందిన దాదాపు 5,000 మంది కళాకారులు అందుబాటులో ఉన్న , బయట వ్యక్తులను తెచ్చి నాలుగు రోజులు తర్ఫీది ఇచ్చి, 21 రోజులు తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ప్రదర్శన చేయించారన్నారు. దీని ద్వారా గుర్తింపు పొందిన తాము నష్టపోవడమే



కాక ప్రజాధనం కోటి రూపాయలు నిరుపయోగమయ్యాయని తెలిపారు. ప్రభుత్వం దీనిపై సమగ్ర విచారణ జరిపి దీనికి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలను గుర్తింపు పొందిన తమకు అందేలా చూడాలని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి ,సాంస్కృతిక శాఖ మంత్రి లు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబెడుతున్న సీఎం సహాయ నిధి : శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ :ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.6,28,700 సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 18 చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ లబ్ధిదారులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, నాయకులు మేడి చంద్రశేఖర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బహదూర్‌పురా ప్రభుత్వ హాస్టల్‌లో కామన్ డైట్ మెనూను ప్రారంభించిన రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ డి.ఎస్.చౌహాన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ గురుకులాలు,వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమార్థం 40శాతం మెస్ ఛార్జీలను పెంచడం,200శాతం కాస్మోటిక్ ఛార్జీల పెంపు మెనూ పెంపు ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రాష్ట్ర సివిల్ సప్లయ్ శాఖ కమీషనర్ డి.ఎస్.చౌహాన్ బహదూర్‌పురాలోని టి.జి.ఎం.ఆర్.ఎస్. గర్ల్స్ గురుకులాన్ని సందర్శించి,అక్కడ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గురుకులంలోని వంట గదిని పూర్తిగా పరిశీలించి,అక్కడ వంట సామాగ్రి,నిత్యావసర వస్తువులను,భోజనంను పూర్తిగా పరిశీలించారు. బియ్యం,కూరగాయలు తదితర వస్తువులను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం ప్రిన్సిపాల్,వార్డెన్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం హాస్టల్ విద్యార్థినులతోకల్సి మెనూ ఛార్జీల పెంపు కరపత్రం చేతిలో పట్టుకుని వారితోకల్సి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

# సనత్‌నగర్ ఇంచార్జ్ డాక్టర్ నీలిమకు భారతీయ మహిళా విజయవంతుల పురస్కారం




సోమాజిగూడ / మేజర్ న్యూస్ :సనత్నగర్ ఇంచార్జ్ మరియు ఏఐసీసీ సభ్యురాలు డాక్టర్ కోటా నీలిమ సామాజిక మార్పు రంగంలో ఆమె అందించిన అద్భుత సేవలకు గుర్తింపుగా భారతీయ మహిళా విజయవంతుల పురస్కారాన్ని అందుకున్నారు. అధికారం బెంగళూరులో జరిగిన ఘనమైన కార్యక్రమంలో ఈ పురస్కారం ఆమెకు మణిహారినీ రాజ కుటుంబానికి చెందిన ఆమె రాజకుమారి ప్రమోదా వడియార్ చెతుల మీదుగా అందజేశారు.ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ట్రోఫీ మరియు ప్రశంసాపత్రంతో కూడి ఉంది. దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష సేవలందించిన మహిళలకు ఈ పురస్కారాలు ప్రదానం చేయగా, తెలంగాణ రాష్ట్రం నుండి డాక్టర్ నీలిమ ఎంపికైనట్లు తెలిపారు.ఇతర విభాగాలలో పురస్కారాలు అందుకున్నవారిలో ప్రముఖ గాయని కవిత కృష్ణమూర్తి, సామాజిక కార్యకర్త శ్రేయా పటేల్, నటి సమీరా రెడ్డి, జర్నలిస్ట్ ధన్యా రాజేంద్రన్, న్యాయవాది పింకీ ఆనంద్, మరియు ఇడ్లీ అమ్మగా ప్రసిద్ధి పొందిన మీనాక్షి అమ్మ ఉన్నారు.ఈ పురస్కారం తను చేసిన సామాజిక సేవలకు ఇచ్చిన విలువైన గుర్తింపు అని అన్నారు. ఈ అవార్డు తెలంగాణ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటిచెప్పడమే కాకుండా, మహిళా సాధికారతకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

# జ్ఞానమాల



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో 106 వ ఆదివారాలు జ్ఞానమాల విజయవంతంగా చేసుకుంటున్న అభ్యుదయ యువజన సంఘం కార్యకర్తలు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. హయత్ నగర్ అన్మగల్ హయత్ నగర్ డివిజన్ ఎల్బీనగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా లోని ఓల్డ్ నేషనల్ హైవే పక్కన ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత బోడ నరసింహ, అభ్యుదయ యువజన సంఘం అధ్యక్షులు జెనిగె జెనిగె కుమార్, ప్రధాన కార్యదర్శి జాయ ఈశ్వర్, గంగని కిషన్, కాటేపాక మల్లేష్, కాటపాక బాబురావు, సూలారం నాగరాజు, కుమార్ నాయక్, వెంకన్న, చెరుకూరు చైతన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సనత్‌నగర్‌లోని బాలికల గురుకులంలో కామన్ డైట్ ప్రొగ్రామ్‌ను ప్రారంభించిన ఉమెన్స్ సెఫ్ట్ వింగ్ ఏస్పీ జె. ఆశోక్‌కుమార్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః సనత్‌నగర్‌లోని గురుకులం హాస్టల్‌లో శనివారం కామన్ డైట్ ప్రొగ్రామ్‌ను ఉమెన్స్ సెఫ్ట్ వింగ్ ఏసీ్ప జె. ఆశోక్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపాల్, వార్డెన్,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ప్రశాంతంగా ముగిసిన మొదటిరోజు గ్రూప్2 పరీక్ష



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలో ఆదివారం జరిగిన మొదటిరోజు గ్రూప్ 2 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 19 పరీక్ష కేంద్రాలలో 7920 మంది అభ్యర్థులను కేటాయించగా, 4316 మంది అభ్యర్థులు మాత్రమే హాజరైనట్టు ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు. పరీక్ష కేంద్రాలను జాయింట్ కలెక్టర్ రాంబాబు పరిశీలించారు. పరీక్ష రాసేందుకు హాజరయ్యే అభ్యర్థుల నుండి ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపిస్తేనే అధికారులు పరీక్షలు రాసేందుకు అనుమతించారు. పరీక్ష సెంటర్ల వద్ద పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

**సూర్యాపేట :** జిల్లా కేంద్రంలో ఆదివారం గ్రూప్2 రాత పరీక్షకు సంబంధించిన




పరీక్షా కేంద్రాలను అదనపు ఎస్పీ నాగేశ్వరరావు పరిశీలించారు. పరీక్షా సరళిని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును పర్యవేక్షణ చేశారు. జిల్లా కేంద్రంలో గల ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల, శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల, బిసి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. అదనపు ఎస్పీ వెంట రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ తదితరులు ఉన్నారు.



**సూర్యాపేట (కలెక్టరేట్) :** జిల్లాలో జరిగిన గ్రూప్ 2 మొదటి రోజు పరీక్షలు సజావుగా జరిగినట్లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జరిగిన పేపర్ 1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటిస్ పరీక్షకు జిల్లాలోని 49 పరీక్ష కేంద్రాల్లో 16857 అభ్యర్థులకు గాను 8608 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు వివరించారు. మధ్యాహ్నం జరిగిన పేపర్ 2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్షకు 16857 అభ్యర్థులకు గాను 8570 మంది అభ్యర్థులు హాజరై, 8287 మంది గైర్‌హాజరైనట్లు చెప్పారు. ఉదయం 51.06 శాతం హాజరు కాగా, మధ్యాహ్నం 50.83 శాతం హాజరు శాతం ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేల్ హాయంలోనే తుంగతుర్తి అభివృద్ధి


## – కందుకూరి లక్ష్మయ్య

తిరుమలగిరి డిసెంబర్ 15 మేజర్ న్యూస్:- తుంగతుర్తి నియోకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే మందుల సామెల్ హాయంలోనే జరుగుతుంది అని తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రేస్ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య అన్నారు. ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి సారధ్యంలో ఎమ్మెల్యే మందుల సామేల్ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలోనే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘణత ఎమ్మెల్యే సామేల్ కె దక్కుతుందని అన్నారు. గతంలో బిఆర్ఎస్ నాయకులు పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి అభివృద్ధి పై దృష్టి పెట్టకుండా కేవలం అక్రమదందాలూ, భూకబ్జాలు, దాడులు వంటి వాటి పై దృష్టి పెట్టి కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించుకున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తిరుమలగిరి యువకులు,ప్రజలు ఎన్నో సంవత్సారాలుగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ జూనియర్‌కాలేజిని ప్రారంబించిన ఘణత ఎమ్మెల్యే మందుల సామేల్ కే దక్కుతుందని అన్నారు.అంతేకాకుండా తిరుమలగిరి మండలం తోండ గ్రామంలొ ఇంటిగ్రేటెడ్ స్కూల్,తుంగతుర్తి లొ ఇంటిగేటెడ్ మార్కెట్,అడ్డగూడూర్‌లో ఐఐటి కాలేజి,మోత్కూలొ బస్ డిపో లాంటి తో పాటు అన్నిగ్రామాల్లో సి.సి.రోడ్లు మంజూరు చసి తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తిసుకు పోతున్నా ఘణత ఎమ్మెల్యే మందుల సామేల్‌కే దక్కుతుందని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు చేసే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దు అని కోరారు.

# ఆలయంలో నిత్యారాధనలు

## క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతోయాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది.ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్లలో బారులు తీరిన భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.ధర్మ దర్శనం.2గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం,గంట సమయం పడుతోంది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం వివిధ విభాగాల నుండి. 57,65,859/- ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు.

## భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో

# ఆర్థిక సాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల అబ్బ సాయిలు గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు.మృతుని భార్య పిచ్చమ్మ కి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న సామ సవేందర్ రెడ్డి సహాయ సహకారాలతో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ఆదివారం ఆర్థిక సహాయంగా అందజేశారు. గ్రామంలో పేదవారి పరిస్థితిని అర్థం చేసుకొని వారికి ఆర్థికంగా సహాయం చేస్తున్న ఉపాధ్యాయుడు సవేందర్ రెడ్డికి యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ అధ్యక్షులు అనంతల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు శీలం మధు గౌడ్, మాజీ సర్పంచ్ లింగాల రాములు, యూత్ ఉపాధ్యక్షులు కొంగల నరేష్, సభ్యులు జలగం గౌతం, చలిగంటి రామకృష్ణ,గుండా శరత్, గౌడిచర్ల నరేష్,కోంద్ర సందీప్,చిర్ర లింగన్న,అనంతుల వెంకటనారాయణ,అనంతుల రాములు,అనంతల సందీప్, తొణుకునూరి మహేష్, కొడిదల అశోక్ తదితర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దెల కృష్ణ లలిత



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గోడకొండ్ల, మాల్. వీటి.నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త మద్దెల కృష్ణ అన్నారు. ఆదివారం వారి గృహంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిరోజు, ప్రతి ఇంట్లో అయ్యప్ప శరణు ఘోష లో భాగంగా ఈరోజు మద్దెల కృష్ణ లలిత ఇంట్లో అయ్యప్ప స్వాములు శరణు ఘోష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, ఇడుకుల్ల భరత్, జగదీశ్వర చారి, అయ్యప్ప స్వాములు పడకంటి. శివ, పాలకుర్ల కృష్ణ, వినీత్, కోటి, శేఖర్ బాధపెల్లి శ్రీకాంత్, బండారు. శ్రవణ్ మల్లోజు గణేష్, సౌండ్ బాక్స్, డెకరేషన్. వెంకటేష్, ఎం.జగదీష్, మద్దెల కృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా గోడకొండ్ల, రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శబరి కొండ మణికంఠ స్వామి దేవాలయంలో 18వ తేదీన జరిగే మహా పడిపూజ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గురుస్వామి కనిగిరి గోవర్ధన్, జగదీశ్వర చారి గురుస్వామి, అయ్యప్ప భక్తులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, పలువురు నాయకులు, అధికారులు, వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప స్వాములు భారీగా తరలివస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్, కమిటీ సభ్యులు తెలిపారు గోడకొండ్ల మాల్, వీటి నగర్ లోని బాధపెల్లి యాదయ్య ఇంట్లో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి, అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం బిక్ష. ఏర్పాటు చేశారు. శ్రీకాంత్ స్వామి, అయ్యప్ప గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేయాలి

## తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర ఉద్యమంలో ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో అహర్నిశలు కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని ఆర్యవైశ్య సంఘం రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ వెంట నడిచి సత్యాగ్రహములో పాల్గొని ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా నిరాహార దీక్ష చేపట్టి రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసినాడు అని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ లక్ష్మయ్య మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలవరపు సంతోష్ ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న గోపారపు సత్యనారాయణ బుద్ధా వీరన్న మహిళా అధ్యక్షురాలు తల్లాడ సూర్య కళ తల్లాడ బిక్షం తల్లాడ కేదారి తల్లాడ శ్రీహరి తల్లాడ శ్రీను బండారు నాగన్న రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా దత్త జయంతి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని సాయిూ మందిరం నందు షిర్డి సాయి సమాజం ఆ'ద్వర్యంలో దత్త జయంతిని ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు సాయిూ,దత్తాత్రేయ మూలమూర్తులకు పంచామతాలతో అభిషేకం, ఆలయ ప్ర'దాన అర్చకులు జానకిరామశర్మ చే అనఘా దేవి వ్రతం నిర్వహించడం జరిగింది.మ'ద్యాహ్న హారతి అనంతరం షిర్డిసాయి సమాజం అ'ద్యేులు త్రిపురమల్ల అంజయ్య,కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఆకుల రాములు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.సాయంత్రం మల్లె,చామంతి, గులాబీ పూలతో సాయిూకు పుష్పార్చనను మహిళా భక్తులచే నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎవూరె వెంకయ్య, కొత్త శ్రీనివాసరావు,గుండా రమేష్, ఏలూరి రాాబు, కామిశెట్టి నందయ్య, తండు సైదారత్నం, వీర్లపాటి రమేష్, ఓరుగంటి నర సింహారావు, పొలిశెట్టి నరసింహారావు, మైలవరపు నాగేశ్వరరావు, మహిళా భక్తులు ఆకుల రజని, వంకాయల పద్మావతి, రాణి,వెంకటలక్ష్మి,వూరె ఇందిర, లక్ష్మి పాల్గొన్నారు.

***చింతపల్లి :*** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం సాయి సన్నిధిలో దత్త జయంతి



సందర్భంగా దత్తునికి ఘనంగా అభిషేకం, పూజలు ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా సాయిబాబాకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, సాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించారు. సాయి నామస్మరణతో చింతపల్లి పరిసరాలు మారి మ్రోగిపోయినాయి. దత్తాత్రేయ జయంతి సందర్భంగా హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి .ధనంజయ పావని దంపతులు, ట్రస్ట్ సభ్యులు కోమిటి శెట్టి వెంకటయ్య దంపతులు, ఊరే కృష్ణయ్య దంపతులు, పుల్లారెడ్డి, తడకమల .శ్రీనివాస్, వందలాదిమంది భక్తులు తదితరులు ఉన్నారు. సాయి సన్నిధికి వచ్చిన భక్తులు గోశాలకు వెళ్లి గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఇట్టి అన్నదాన ప్రసాద కార్యక్రమం దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు,ప్రతినిత్యం ఉంటుందని చైర్మన్ ధనుంజయ తెలిపారు.

# మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి

## చెరుకు నగేష్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం సూర్యాపేట జిల్లాకు నూతనంగా మంజూరు చేసిన జవహర్ నవోదయ విద్యాలయ కేంద్రీయ పాఠశాలను చివ్వెంల మండలానికి కేటాయించాలని తెలంగాణ యువజన సంఘం మండల అధ్యక్షులు చెరుకు నగేష్ ఆదివారం ఒక ప్రకటలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చివ్వెంల మండలానికి మూడు జాతీయ రహదారుల వసతి ఉండడంతో పాటు పాఠశాల భవన నిర్మాణానికి అనువైన ప్రభుత్వ భూములు ఉన్నాయని చెప్పారు. సూర్యాపేట జిల్లాకు అతి దగ్గరగా ఉన్న మండల కేంద్రానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని మండలంలో ఏర్పాట చేసే విధంగా సహకరించాలన్నారు. నవోదయ విద్యా పాఠశాలను జిల్లా కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి తమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అంశం పై కమిషన్ ఆరు నెలల గడువు పెంచాలి

## తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్



హాలియా, మేజర్‌న్యూస్ : ఎస్సి వర్గీకరణ అంశం పై విచారణ కోసం నియమించిన వన్ మెన్ ఎంక్వయిరీ కమిషన్ గడువు ఆరు నెలల వరకు పెంచాలి. తెలంగాణ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ అంశం మీద విచారించుటకు నియమించిన వన్ మెన్ ఎంక్వయిరీ కమిషన్ కు ఇప్పుడి వరకు రాష్ట్ర వ్యాపితంగా అన్ని వర్గాల నుండి అన్ని జిల్లాల నుండి సమాచారం రాలేదు. పూర్తి సమాచారం రావాడనికి, వచ్చిన వినతి పత్రాలను అధ్యాయము చేయుటకు మరో 6 నెలల గడువు పెంచాలనీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తాళ్లమల్ల హసేన్ రాష్ట్ర అధ్యక్షులు తళ్లమల్ల హసేన్ కోరినారు. గుంటూరులో జరుగు మాలల మహా గర్జన బహిరంగ సభకు వెళ్తూ మిర్యాలగూడలో కొద్దీ సేపు ఆగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామర్ల జానయ్యతో కలిసి మాట్లాడుతూ నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ వెంటనే 15 రోజులలో చేస్తామని ప్రకటించడం తొందర పాటు చర్య అని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన సూచనలను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఆర్టికల్ 341నీ సవరించి చట్టం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేయుటకు మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తన తీర్మానం చేసి పంపాలని తెలిపినారు. మాల మహానాడు రాష్ట్ర కార్య దర్శి నామ లింగయ్య, జిల్లా నాయకులు మోటమర్రి కృష్ణయ్య, డాక్టర్ అచ్చింతరావు. భూతం అర్జున్. మండల చెన్నయ్య. న్యాయవాది ఏడిండ్ల అశోక్, మాలమహానాడు సూర్యాపేట, నల్గొండ జిల్లా నాయకులు కంచరదాసు ఆనంద రావు, ఇట్టమల్ల బిక్షం పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు

# రవీంద్ర కుమార్‌ను కలిసిన నాగులవంచ తిరుపతిరావు



గుర్రంపోడు, మేజర్ న్యూస్ : నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షు డు, దేవర కొండ మాజీ శాసన స భ్యులు రమావత్ రవీంద్ర కుమా ర్‌ను ఆదివారం ఆయన నివాసంలో గుర్రం పోడు మండల బీఆర్ఎస్ నూతన అధ్యక్షుడు నాగుల వంచ తిరుపతిరావు మర్యా దపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. శు భాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ గుర్రంపోడు మండల బీఆర్ఎస్ అధ్యక్షు డిగా ఎన్నికైన నాగులవంచ తిరు పతి రావుకు శు భాకాంక్షలు తెలియజేసి గుర్రం పోడు మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని పేర్కొన్నార.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, నాగులవంచ నాగేశ్వర రావు, కామళ్ల రాములు,సల్వాది నగేష్,కొండ్రపల్లి గిరి,ముదుపు ఈదయ్య పాల్గొన్నారు.

# కల్వకుంట్ల గ్రామ సమస్యలు పరిష్కరించాలని ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ





మునుగోడు.మేజర్ న్యూస్ః మండలంలోని కల్వకుంట్ల గ్రామ సమస్యలను పరిష్కరించాలని గ్రామానికి చెందిన సీపీఎం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అదివారం ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల ముత్యాలు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఉమ్మడి నల్గోండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కల్వకుంట్ల గ్రామ అయినప్పటికి గ్రామానికి కనీసం బస్సు సౌకర్యం లేదని వారు అవేదన వ్యక్తం చేశారు. తక్షణమే డిసీసీబీ చైర్మన్ స్పందించి గ్రామానికి బస్ సౌకర్యం మరియు కల్వకుంట్ల నుంచి వెల్మకన్నె వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాన్ని నిర్మించాలని, పాత ఊరు నుంచి వెంకటేశ్వర గూడెం వరకు స్తంబాలను ఏర్పాటు చేసి వీధిలైట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. కట్ట వారి బోరు దగ్గర్నంచి బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అనేక ఏళ్ల నుంచి గ్రామ ప్రజలకు చిరకాల కోరికగా మిగిలిపోతున్నాయని పాలకులు మారుతున్న ప్రభుత్వాలు మారుతున్న ప్రజలు బతుకులు మారడం లేదన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యొక్క సంతకాలను సేకరించి త్వరలో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు డిసిసిబీ చైర్మన్ స్పందించి గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యల పైన దృష్టి పెట్టి సమస్యలను పరిష్కారించాలన్నారు. లేని పక్షంలో గ్రామ సమస్యలను పరిష్కారించేంతవరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ పోరాటాలకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పగిళ్ల మధు, అయితగోని యాదయ్య, బోందు పెద్ద అంజయ్య, పగిళ్ల అంజయ్య, నారగోని సైదులు, పగిళ్ల యాదయ్య, సింగపంగా లింగయ్య, డివైఎఫ్ఐ నాయకులు కట్ట లింగస్వామి. కట్ట వెంకన్న, కట్ట ఆంజనేయులు, జిల్లపల్లి శివ, నారగోని పవన్, సింగపంగా దినేష్, గ్రామ ప్రజలు నకరికంటి శేఖర్, సింగపంగా ముత్తయ్య, షేక్ ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బీబీనగర్,మేజర్,న్యూస్ః రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొండమడుగుమెట్టు వద్ద ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఉప్పల్ మేడిపల్లి,వినాయక్ నగర్‌కు చెందిన షెక్ అవైస్ (24) ఆదివారం తెల్లవారుజామున ఇన్నోవాక్రిస్టా వాహనం టీఎస్04ఎఎల్3789 గల కారుపై జనగాం నుండి హైదరాబాద్ వైపు వస్తుండగా మండలపరిధి కొండమడుగుమెట్టు సమీపంలోని జైన్ కంపెనీ వద్ద గుర్తు తెలియని టీఎస్08యూడీ4717గల లారీ వెనుక నుండి అతీవేగంగా ఢీ కొట్టింది.దీంతో కారు నుజ్జునుజ్జు అయింది.డ్రైవరు షెక్ అవైస్‌కి తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందారు.మృతుడి తండ్రి ఎస్కే వాజిద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# సమగ్ర శిశు ఉద్యోగులు సమ్మెకు టీఎస్‌యుటిఎఫ్ మద్దతు

## పెర్మల్లా వెంకటేష్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగ శిబిరాల సందర్శించి వారి దీక్షకు మద్దతు ప్రకటించిన టీఎస్ నల్గొండ జిల్లా కమిటీ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ నుంచి పిసిసి అధ్యక్షుడు హోదాలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కేజీబీవీలకు, యుఆర్ఎస్ సిబ్బందికి టీఎస్ యుటిఎఫ్ సంఘం పోరాటాల ద్వారా ఎన్నో హక్కులు సాధించబడ్డాయని ఇక ముందు కూడా వారికి మినిమం స్కేల్ సాధించేవరకు టియస్ యూటీఎఫ్ సంఘం వారి వెన్నంటే ఉండి వారి సమస్యల సాధనకు పోరుడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, నలపరాజు వెంకన్న, పూర్వ జిల్లా కార్యదర్శి పి. రాజశేఖర్, మండల బాధ్యులు సిహెచ్.లక్ష్మీనారాయణ, మధు, శేఖర్, సిహెచ్. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్ ఫలితలో రేణుకా దేవి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : టిజిపిఎస్‌సి ప్రకటించిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో హిందీ సబ్జెక్టులో ఓపెన్ కేటగిరీలో ఉద్యోగం సాధించిన రేణుక దేవి. అంతముందు గురుకులాల్లో హిందీ టిజిటి పిజిటి సాధించి ప్రస్తుతం హిందీ విభాగంలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించింది. నేను ఉద్యోగం సాధించడానికి నా తండ్రి ఉడుత ఎల్లయ్య తల్లి సోదరులు సోదరీ మణులు భర్త చిగుళ్ల శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యుల అందరి ప్రోత్సవంతోటే జేఎల్ ఉద్యోగం సాధించినట్లుగా తెలిపింది. కుటుంబ సభ్యులందరూ కూడా జేఎల్ సాధించినందుకు అభినందించారు.

# గ్రూప్-2 అభ్యర్థులకు హెల్ప్ డెస్క్

## డి.వై.యఫ్.ఐ. మల్లం మహేష్




నల్గొండ టౌన్, మేజర్ న్యూస్ : భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండలో గ్రూప్-2 పరీక్ష సందర్భంగా హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పోరాటాల ఫలితంగా జరుగుతున్న పరీక్షల సందర్భంగా నిరుద్యోగులకు సహాయకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సుదూర ప్రాంతాల నుంచి వెల్లి వచ్చిన అభ్యర్థులతో పరీక్ష కేంద్రాలను తెలియజేసి సహకరించడం జరిగిందన్నారు సందర్భంగా గ్రూప్ టు పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నల్లగొండ పట్టణ నాయకులు కర్లపూడి రాము, బండ మహేష్, బోగారి సుకుమార్, అనిల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి మున్సిపాలిటీని రద్దుచేసి గ్రామపంచాయతీగా పునరుద్ధరించాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీని రద్దుచేసి పోచంపల్లి, రేవనపల్లి ముక్తాపూర్ గ్రామపంచాయతీలను పునరుద్ధరించాలని ఆదివారము పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్‌లో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొండమడుగు రాజు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ తడక యాదగిరి, పట్నం కృష్ణ కుమార్ గ్రామ పంచాయతీ ఆవశ్యకత గురించి వివరించారు. 2వ వార్డ్ కౌన్సిలర్ కొంగరి కృష్ణ మాట్లాడుతూ మున్సిపల్ ద్వారా గ్రామ ఉనికిని కోల్పోయాం కావునా ఇదే స్ఫూర్తి తో గ్రామ పంచాయతీ సాధించుకోవాలి అన్నారు. మాజీ సర్పంచ్ ధారెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ సాధన కోసం తన పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కావాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమం లో భారత లవకుమార్, మునుకుంట్ల బాలచంద్రం చిక్క కృష్ణ, చింతకింది రమేష్, డబ్బికార్ సాహేశ్, సన్ననరసింహ, నార్లకంటి రాంరెడ్డి, మహేష్, పాండు, నరసింహ, లింగుస్వామి, బాలయ్య, మల్లేష్, రాజిరెడ్డి, మహేష్, లక్ష్మయ్య, నరేందర్, మల్లయ్య, భీమయ్య, ఏళ్ళస్వామి, శేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు ,ప్రజలు ,యువకులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిభిరాలు పేదలకు ఎంతో ఉపకరిస్తాయి

## పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః ఉచిత హెల్త్ క్యాంప్‌ల ద్వారా నిరుపేదలకు, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపకరిస్తుందని పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఉన్న బేబిమూన్ పాఠశాల ఆవరణలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రికి చెందిన 13 మంది వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్‌క్యాంప్‌లో బిపి, షుగర్, ఇసిజి, కార్డియాలజి, బోన్‌స్కానింగ్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గతంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆపరేషన్లను ఉచితంగా నిర్వహించినట్లు గుర్తు చేశారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిటెక్ చదువుతున్న పేద విద్యార్థి మందడి రోహిత్‌కు ల్యాప్‌ట్యాప్‌ను అందజేశారు. హెల్త్‌క్యాంప్‌కు యామా ప్రభాకర్ 15వేల రూపాయల మందులను అందించడంపట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణఅధ్యక్షులు అంజద్‌అలీ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, కరీమ్‌బేగ్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పోలెబోయిన నర్సయ్య యాదవ్, సంఘం మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అధ్యక్షులు గోదల రంగారెడ్డి, ఉపాధ్యక్షులు సునీల్‌రెడ్డి, కోశాధికారి చిలుముల శ్రీనివాసరెడ్డి, సభ్యులు కట్కూరి చంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సైదిరెడ్డి, వెన్న వెంకట్‌రెడ్డి, దండ వెంకట్‌రెడ్డి, కాకి మల్లారెడ్డి, సూరం అనిల్‌రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఉన్నత పాఠశాల పోచంపల్లి 1999-2000 పదవ తరగతి బ్యాచ్ 25 సంవత్సరాల సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఆదివారము పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పాఠశాల చైర్మన్ సింగనబోయిన సత్యనారాయణ, హెచ్ఎం నామని భాస్కర్, ఉపాధ్యాయులు పట్నం కృష్ణ కుమార్, ఎస్.లక్ష్మీనారాయణ, డి.నరసింహ చారి, ఎన్.బస్వారెడ్డి, ఎం వెంకటేశం, మహేష్, ఐలయ్య, వెంకటమ్మ, లత, లలిత, అనిత, కమల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు తమ చిన్ననాటి అనుభవాలు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యాభ్యసన అనుభవాలను పంచుకున్నారు. ప్రస్తుత వారి విద్య వైవాహిక జీవన ఉద్యోగ విషయాలను ఒకరికి ఒకరు చెప్పుకొని ఉల్లాసంగా సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు చెరుకు వెంకటేష్, గుండు రాజశేఖర్, భారత హరిప్రసాద్, చెరుకు శ్రీధర్, బి.జీవన్, మాసూదాన్ రెడ్డి, కొమిరెల్లి ప్రదీప్ రెడ్డి, భూపాల్, బోదాసు శేఖర్, కట్కం శ్యాం, తిండ శివ, వి.రజిని, కె.లావణ్య, బింగి కవిత, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి గ్రామ వ్యవసాయ రైతన్నలకు అండగా ఉంటాం

## వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మేఘ రెడ్డి

మునుగోడు.మేజర్ న్యూస్ః కొంపల్లి గ్రామం వ్యవసాయ రైతన్నలకు అండగా ఉంటాం అని వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మేఘ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ విజేందర్ రెడ్డిలు అన్నారు. సంస్థాన్‌నారాయపురం మండలంలోని పుట్టపాక గ్రామం నుండి మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామం పెద్ద చెరువులోకి వచ్చే కాల్వ మొత్తం పూడ్చుకపోయిందని ఇటీవల గ్రామస్తులు వారి దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన వెదిరే బ్రదర్స్ ఆదివారం పుట్టపాక నుండి కొంపల్లి గ్రామం పెద్ద చెరువు లోకి వచ్చే కాలువను గ్రామస్తులతో కలిసి వారు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాలువ పూడిపోవడంతో చెరువులోకి నీళ్లు రావడం లేదని అవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే కాలువ ద్వారా చెరువులోకి నీళ్లు రావడానికి కాలువ నిర్మాణానికి అయ్యే ఖర్చు త్వరలోనే మంజూరు చేయించి ఈ ఎండాకాలంలోపే పూర్తి చేపిస్తామని గ్రామ రైతులకు హామి ఇచ్చారు. దీంతో కొంపల్లి గ్రామ ప్రజలు వారికి అభినందనలు తెలియజేసి మా గ్రామంలో మీరు పుట్టడం ఒక అదృష్టమని సంతోషం వ్యక్తం చేస్తూ మీకు ఋణపడి ఉంటమాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, బోయపర్తి లింగయ్య, మాజీ ఎంపీటీసీ పార్వతి లింగయ్య, జీడిమెట్ల మల్లయ్య (భీముడు), తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ వారి ఆశీస్సులు అందరి పైన ఉండాలి

## – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




భువనగిరి, మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం నందు కలియుగదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ ప్రజల పైన శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా తెలంగాణ రాష్ట్రము, భువనగిరి ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించిన్నాను అని తెలిపారు.

# కురారం గ్రామం నందు ఉచిత మెగా వైద్య శిబిరం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలో శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌం డేషన్ ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగుతున్న పల్లె పల్లకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 115వ ఉచిత మెగా వైద్య శిబిరం రాజాపేట మండలం కుర్రారం గ్రామం నందు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం నందు డాక్టర్ చావా రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు షుగర్, బీపీ, న్యూరోపతి, బిఎండి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను డాక్టర్ సలహా మేరకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం రామపాడు పాండవుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నందు పిఆర్‌కె హాస్పిటల్ అధినేత మరియు వైద్యరత్న అవార్డు గ్రహీత చావా రాజ్ కుమార్ గ్రామ ప్రజలకు వివిధ దీర్ఘకాలిక సమస్యలు, వాటి నివారణ గురించి వివరించారు. అంతేకాకుండా అతి తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని గ్రామాలలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు అదే విధంగా ఆసుపత్రి నందు వివిధ ఆపరేషన్ సౌకర్యాలు మరియు స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య సేవలను వచ్చి గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ ఉచిత వైద్య శిబిరం నందు ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు హాజరయ్యారు. శిబిరంలో 200కు పైగా ప్రజలకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు.

# స్వర్ణగిరిని దర్శించుకున్న వి.బి.ఎన్ సంస్థ



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆదివారం ఉదయం 10:30 నిమిషాలకు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో సుగంధ భరిత పుష్పమాలలతో, మేళతాళ మృదంగ ధ్వనుల మధ్య సర్వాంగ సుందరంగా అలంకరించిన శ్రీవారి వైభవోత్సవం నందు శ్రీవారి విశిష్ట కల్యాణ మహోత్సవంలో వి.బి.ఎన్ సంస్థ వారు పాల్గొన్నారు. శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.

# వెన్నెల కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



భువనగిరి, మేజర్‌న్యూస్ : గ్రూప్-2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ హనుమనంత రావు. ఆదివారం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రారంభం అయ్యాయి. భువనగిరి పట్టణంలోని ట్రైమ్స్, యూనిటీ, వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసి సిసి కెమెరాలను, అభ్యర్థుల హాజరు శాతం, బయోమెట్రిక్ నునిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 6078 మంది అభ్యర్థులకు గాను, 2971మంది హాజరు కాగా, 3107 మంది గైర్హాజరు అయ్యారని అన్నారు. మధ్యాహ్నం సెషన్‌లో మొత్తం 6078 అభ్యర్థులకు గాను 2961 హాజరు కాగా, 3117 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

# కోర్టు కేసులలో రాజీ పడడమే రాజా మార్గం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు




భువనగిరి, మేజర్‌న్యూస్ : శిక్ష దారులు వివిధ రకాల కేసులలో రాజు పడి కేసులను ఉపసంహరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు సూచించారు. జిల్లా కేంద్రంలోని వివిధ రకాల కోర్టు కేసులలో లోక్ అదాలత్‌ను జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లను అన్ని కోర్టుల ప్రాంగణంలో నిర్వహించి 8 సివిల్ కేసులు, 2128 క్రిమినల్ కేసులును, సైబర్ క్రైమ్స్ కేసులును, బ్యాంకు, బి.ఎస్.ఎన్.ఎల్ 56 ప్రి లిటిగెషన్ కేసులగా మొత్తం 2192 కేసులును పరిష్కరించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా కోర్టు ప్రాంగణములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజీ పడదగు కేసులును రాజీ పరుచుకొని స్నేహ పూర్వక జీవనాన్ని సాగించాలని తద్వారా కుటుంబ శ్రేయస్సుకు పాటుపడాలని తెలిపారు. రెండు క్రిమినల్ కేసులలోని బాధితులకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా 18 లక్షల నష్ట పరిహారాన్ని అందచేసారు. అనంతరం నల్సా 15100 ఫ్లెక్సీ బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, అదనపు డి.సి.పి సి.హెచ్. లక్ష్మినారాయణ, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొబ్బురి హరినాథ్ గౌడ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# పతంగి బిజెపి నూతన కమిటి ఎన్నిక

చౌటుప్పల్, మెజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో బిజెపి అధ్యక్షులు అద్వర్యంలో బూత్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిదిగా చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అసెంబ్లీ కన్వినర్ దూడల భిక్షం హజరయ్యారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ బిజెపి జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు బూత్ కమిటీలు ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యకర్తల బలాన్ని నమ్మి ముందుకు సాగుతున్న పార్టీ అని అన్నారు. కేంద్రప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు తెలుపవలసిన భాద్యత ప్రతీ కార్యకర్తకు ఉండాలని అన్నారు. పంతంగిలోని 18,19,20,21 బూత్‌లకు అధ్యక్షులుగా మార్గం వెంకటేష్, నాటిశివ, తూర్పునూరి దయాకర్,మిర్యాల సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అశోక్,కృష్ణ,వెంకటష్, ఐలయ్య,సాయి, మహేష్, నరేష్ తదితారులు పాల్గోన్నారు.

# షేక్ గోరపాషా మృతి పార్టీకి తీరని లోటు

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : షేక్ గౌర పాషా మృతి పార్టీకి తీరనీ లోటని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్. బాలు నాయక్ అన్నారు.. ఇటీవల మరణించిన గోర పాష కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా .నరసింహారెడ్డి ,మాజీ ఎంపీపీ కొండూరు .భవాని పవన్ కుమార్ ,మాజీ జెడ్పిటిసి. హరి నాయక్,మాజీ సర్పంచ్. జంగయ్య గౌడ్, బుచ్చయ్య, కే.వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# డబల్ బెడ్ రూమ్ దగ్గర మౌలిక సదుపాయాలు ప్రారంభం

## ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణ పరిధిలోని కొండభీమనపల్లి రోడ్డు వద్ద ఉన్న డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లకు మౌలిక వసతులను పార్టీ శ్రేణులు మరియు సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్. అనంతరం డబుల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేసిన సందర్భంగా డబుల్ బెడ్రూం కాలని వాసులు ఎమ్మెల్యే బాలు నాయక్‌ని శాలువాతో సత్కరించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేదింటి కలను సాకారం చేసేందుకే డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు మరియు వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి బృహత్తర కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. గూడులేని వారి గోస తీర్చడానికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీలు భవాని పవన్ కుమార్,బిక్కు నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్లు పున్నబోయిన భూదేవి సైదులు,జయ ప్రకాష్,శ్రీనివాస్ యాదవ్, థౌఫిక్,రైస్,మురళీ, మాజీ ఎంపీటీసీలు గడ్డం వెంకటయ్య,మంజుల మోతిలాల్ నాయక్, ఐఎన్‌టిజి నాయకులు నిరంజన్, టిజిఎస్‌పిడిసిఎల్ అధికారులు ఏడి సైదులు, ఏఇ రాజేష్, డిఇ విద్యాసాగర్, పిఆర్ డిఇ లింగా రెడ్డి, పిఆర్ ఏఇ శంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ హుస్సేన్, మున్సిపల్ ఏఇ రాజు, కాంట్రాక్ట్ సంతోష్ నాయక్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఎర్ర కృష్ణ జాంబో, యువ నాయకులు అశోక్, బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.